# ప్రమాద రహిత రాష్ట్రంగా మార్చేందుకు కృషి

- రాష్ట్ర రవాణా, బి.సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- అతివేగం, నిర్లక్ష్యం వల్లే ప్రమాదాలు : మంత్రి వాకిటి శ్రీహరి
- మహబూబ్‌నగర్‌లో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం



విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్18, ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని రోడ్డు ప్రమాద రహిత రాష్ట్రంగా మార్చేందుకు పెద్ద ఎత్తున ఆరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా రోడ్డు రవాణా బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పశు, సంవర్ధక మత్స్య, యువజన సర్వీసులు, క్రీడలశాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి మహబూబ్‌నగర్ జిల్లాలోని పంచవటి విద్యాలయంలో శనివారం నిర్వహించిన "అరైవ్ అలైవ్" రోడ్డుభద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా పాల్గొన్నారు. తొలుత ఎంవిఎస్ డిగ్రీ కళాశాల నుండి పంచవటి విద్యాలయం వరకు హెల్మెట్ పై అవగాహన కల్పిస్తూ వాహన దారులతో కలిసి బైక్‌ర్యాలీలో మంత్రులు పొన్నం, వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. పంచవటి విద్యాలయానికి చేరుకున్న మంత్రులు పంచవటి విద్యాలయలో విద్యార్థులు ఏర్పాటు చేసిన మానవ హారాన్ని సందర్శించి రోడ్డు నిబంధనలను పాటిస్తాం, ప్రమాదాలను నివారిస్తా అని నినాదం చేస్తూ విద్యార్థులకు అవగాహన కలిగించారు. తదుపరి పంచవటి విద్యాలయంలో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ లో భాగంగా హెల్త్ క్యాంప్, ఐక్యాంప్ ను మంత్రులు ప్రారంభించారు. సిపిఆర్‌పై అవగాహన కల్పించారు. విద్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్‌ను మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లో ట్రాఫిక్ రూల్స్ సిగ్నల్స్ ,జీబ్రా క్రాసింగ్, స్కూల్ హాస్పిటల్ జోన్,యూటర్న్ తదితర వాటిపై విద్యార్థులు అవగాహన కల్పించారు.అనంతరం పంచవటి విద్యాలయం విద్యార్థులు రోడ్డు ప్రమాదాలు జరిగితే కుటుంబాలు పడే ఇబ్బందులు, ఇంటి పెద్దను కోల్పోతే పిల్లలు పడే కష్టాల పై నృత్యాల ద్వారా రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని రోడ్డు ప్రమాద రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున "అరైవ అలైవ్" అనే నినాదంతో రోడ్డు భద్రతా,ట్రాఫిక్ నిబంధనల మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రతిరోజు రహదారులపై ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని , వేలాది మంది వారివిలువైన ప్రాణాలను కోల్పోతున్న విషయాన్ని మనం ప్రతిరోజు పత్రికల్లో చూస్తున్నా మని అన్నారు. అందుకే ఈ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం " అరైవ్ అలైవ్ " అనే నినాదంతో, రోడ్డు రవాణాశాఖ, పోలీసుశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 13నుంచి 18వరకు పెద్ద ఎత్తున రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని చేపట్టిందని గుర్తు చేశారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయని, వారి జీవితాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్ని విధాల సామ దాన, భేద, దండ రూపాల్లో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి నడుం కట్టిందని తెలిపారు. దీనికి అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు పోలీస్, రవాణాశాఖ ద్వారా పెద్దఎత్తున నిర్వహిస్తుందని తెలిపారు.



బైక్ ర్యాలీలో మంత్రులు పొన్నం, వాకిటి శ్రీహరి

ప్రజల భాగస్వామ్యం లేకుండా ఏ కార్యక్రమం విజయవంతం కాదు అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి ప్రజలలో రోడ్డు భద్రత పై విస్తృత ప్రచారం చేస్తుందని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారిని మొదటి ఖిగోల్డెన్ అవర్లోఖి హాస్పిటల్కు చేర్చి వారి ప్రాణాలను కాపాడిన వారికి గుర్తించి "రహవీర్" పథకం కింద ప్రభుత్వం పారితోషికాన్ని అందిస్తుందని అన్నారు. గతంలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగితే కేసుల భయంతో ఎవరు పట్టించుకోకపోయేది. ఇప్పుడు ప్రమాదం జరిగిన మొదటి గంటలో హాస్పిటల్‌కి చేర్పిస్తే 25వేల పారితోషికంతో రహవీర్ అవార్డుఅందిస్తుంది అని అన్నారు. సంవత్సరంలో ఒక్కరు ఐదు సార్లు ఈ అవార్డు పొందవచ్చు. రోడ్డు రవాణా శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు ఈ పథకం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించడానికి యునిసెఫ్ సహకారంతో పాఠశాలలో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు. ప్రతి నెల జిల్లా కలెక్టర్ నేతృత్వంలో, అధికారులు, ప్రజా ప్రతినిధులు, జాతీయ రహదారులపై గుర్తించిన బ్లాక్ స్పాట్లను సందర్శించి అక్కడ సైన్ బోర్డులను ఏర్పాటు చేసి ట్రాఫిక్ నిబంధనలపై, రోడ్డు భద్రత నియమాలపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ఇది ఒకసామాజిక కార్యక్రమం,దీనిని అందరంబాధ్యతగా నిర్వహించాలి. రోడ్డు రవాణా శాఖ అధికారులు,పోలీస్‌శాఖ అధికారులుతరచూవాహనాల తనిఖీలు చేయాలని, డ్రైవింగ్ లైసెన్సులను తనిఖీచేయాలని, నిబంధనలు పాటించనీ వారికి అవగాహన కలిగించి -మిగతా4లో..

## రోడ్డు భద్రతా నియమాలు పాటిద్దాం.. ప్రమాదాలను నివారిద్దాం!

### ట్రాఫిక్ రూల్స్ పాటించడం మన సామాజిక బాధ్యత : డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్

**నారాయణ పేట, ఏప్రిల్18 ప్రభాతవార్త:** నారాయణపేట ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సురక్షితంగా గమ్యానికి చేరండి కార్యక్రమం కింద నారాయణపేట జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలతో హెల్మెట్ ధరించి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ మార్కెట్ యార్డ్ నుంచి ప్రారంభమై అంబేద్కర్ చౌరస్తా, సత్యనారాయణ చౌరస్తా, యాద్గిర్ రోడ్డు, పాత బస్టాండ్, సెంటర్ చౌక్ మీదుగా శ్రీ గార్డెన్స్ వరకు కొనసాగింది. ర్యాలీ ద్వారా ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, హెల్మెట్ వినియోగం అవసరం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో జోగులాంబ జోన్07 డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సురక్షితంగా గమ్యానికి చేరండి కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృత చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా లక్షలాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా



మాట్లాడుతున్న డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్

పాటిస్తేనే ఈ ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు వాహన దారులుతప్పనిసరిగా హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని -మిగతా4లో..



# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

- గ్రామస్తులు కలిసికట్టుగా ఉంటేనే అభివృద్ధి
- లైఫ్లీ హుడ్ ఇంక్లూజివ్ ప్రోగ్రాంకు గట్టు మండలం ఎంపిక
- ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

**గద్వాల ఏప్రిల్18, ప్రభాతవార్త:** అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని, లబ్ధిదారులువాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.గట్టు మండలం చమన్ ఖాన్ దొడ్డి గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న పలువురు లబ్ధిదారుల నూతన గృహాలను కలెక్టర్, ఎమ్మెల్యేలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వేదిక వద్ద పలువురు లబ్ధిదారులుమాట్లాడుతూ సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు ఒకేసారి పెద్ద ఎత్తున గృహప్రవేశాలు చేసుకోవడం సంతోషంగా ఉందని, మరో విడతలో ఇండ్లు లేని వారికి కూడా ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని -మిగతా4లో..



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

## పొలంలో క్షుద్ర పూజలు

### భయందోళనలో గ్రామస్తులు

**గద్వాల ఏప్రిల్ 18,ప్రభాతవార్త:** గుర్తు తెలియని మంత్రగాళ్ళు కొందరు గ్రామాల్లో తిరుగుతూ రాత్రుల పూట క్షుద్ర పూజలు చేస్తూ ప్రజలను బయభ్రాంతులకు గురించేస్తున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు.గత శుక్రవారం అమావాస్య కావడంతో గుర్తు తెలియని దుండగులు పొలంలో క్షుద్ర పూజలను నిర్వహించినట్లు గ్రామస్తులు గుర్తించారు. క్షుద్ర పూజ ఆనవాళ్లు చూసిన గ్రామస్తులు భయందోళనకు గురయ్యారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఎలుకూరు గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. క్షుద్ర పూజలు జరిపిన పొలం రైతు ఏమాత్రం భయపడకుండా క్షుద్ర పూజలు జరిపిన వస్తువులను మట్టి బొమ్మలను అన్నింటినీ కుప్పచేసి మంటల్లో కాల్చడం కాల్చారని సిపిఐ నాయకులు రంగన్న తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా సమస్య ఉంటే మనిషి మనిషి మాట్లాడుకుని పరిష్కారం చేసుకోవాలి కానీ ఇలాంటివి చేయడం వల్ల ఎవరికి లాభం అని ప్రశ్నించారు. ఇలాంటి మూర్ఖపుపనుల వల్ల మంత్రగాళ్ళకు తప్ప మనుషులకు ఎవరికీ లాభం లేదని ఆయన విమర్శించారు.చస్తామని తెలిసికూడ పంట పొలాలకు ఫర్టిలైజర్,లిక్విడ్ మందులు వాడుతూ అలాగే చస్తామని తెలిసినా మద్యపానం ధూమపానం మనుషులు వాడుతున్నారు. అయినా ఈ కాలం క్షుద్ర పూజలనునమ్మే పరిస్థితి లేదనికామ్రేడ్ రంగన్న తెలియజేస్తూ ఆబాదిత పొలంరైతుకుఅఖిల్‌కు ధైర్యం చెప్పారు.



క్షుద్ర నిర్వహించిన దృశ్యం

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**బాల బాలికల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం..**

**రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి**



సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహ సిబ్బందితో మాట్లాడుతున్న కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి

**దేవరకద్ర, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ చైర్‌పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి సూచించారు. శనివారం దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల ఉండే గదులను,వసతి గృహం పరిసరాలను,వంటశాలను,రికార్డులను పరిశీలించారు. వసతులు, భోజనం మీకు ఎలా అందిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులను అడిగారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. వసతి గృహాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు.విద్యార్థుల విషయంలో నిరక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్‌రెడ్డి, వసతి గృహ వార్డెన్ తూర్యానంద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తతే భద్రత

- వేసవి సెలవుల్లో జాగ్రత్తలు అవసరం
- దొంగతనాల నివారణకు ప్రజల సహకారం అవసరం
- మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి



**మహబూబ్‌నగర్ క్రైమ్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** వేసవి కాలంలో పాఠశాలల సెలవులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలు పెళ్లిళ్లు, పర్యటనలు, కుటుంబ సభ్యులతో బయటకు వెళ్లడం ఎక్కువగా జరుగుతుందని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ జానకీ తెలిపారు.ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని దొంగతనాలు జరిగే అవకాశాలు అధికంగా ఉంటాయని పేర్కొన్నారు. కాబట్టి జిల్లా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని పోలీసులకు సహకరించాలని ఒక ప్రకటనలో సూచించారు.దొంగతనాల నియంత్రణ కోసం ప్రజలు క్రింది సూచనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

**పోలీసుల సూచనలు:** ఇంటి బయట లేదా డాబాలపై నిద్రించే వారు మెడలోని బంగారు ఆభరణాలపై జాగ్రత్త వహించాలి... ఇంట్లో అధిక మొత్తంలో బంగారం, నగదు ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచడం మంచిది... బస్సుల్లో ప్రయాణించే సమయంలో మీ సామాను జాగ్రత్తగా పట్టుకుని ఉండాలి. అపరిచితులు ఇచ్చే ఆహారం, పానీయాలు స్వీకరించవద్దు... ఊరికి వెళ్తున్నప్పుడు విలువైన వస్తువులు ఇంట్లో ఉంచకుండా భద్రంగా దాచుకోవాలి... బీరువా తాళాలు బయట కనబడే ప్రదేశాల్లో ఉంచకూడదు... ఇంటి తలుపులకు నాణ్యమైన తాళాలు ఉపయోగించాలి, తాళం బయటకు కనిపించకుండా జాగ్రత్త పడాలి...ఇంటి ముందు చెప్పులు ఉంచడం, లైట్లు ఆన్‌లో ఉంచడం ద్వారా ఇంట్లో ఎవరైనా ఉన్నట్టు భావన కలుగుతుంది... పేపర్ బాయ్, పాలు వేసే వారికి ముందుగానే తెలియజేయాలి... విశ్వసనీయమైన వాచ్‌మెన్‌లను మాత్రమే నియమించుకోవాలి...ఊరికి వెళ్లే ముందు స్థానిక పోలీస్ స్టేషన్‌కు, నమ్మకమైన పొరుగువారికి సమాచారం ఇవ్వాలి. తరచుగా ఇంటి పరిస్థితి గురించి పొరుగువారిని సంప్రదించాలి -మిగతా4లో..

## సంక్షేమ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తాం

■ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 20వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ కార్యక్రమాల అమలును విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులకు ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో ఈ నెల20 నుంచి 26 వరకు నిర్వహించనున్న సంక్షేమ వారోత్సవాలను ప్రతీ జిల్లాలో సమగ్రంగా, ప్రజలకు చేరువగా నిర్వహించాలని స్పష్టం చేశారు.శనివారం సాయంత్రంహైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సెక్రటేరియట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం ద్వారా జిల్లా కలెక్టర్లు,వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సంక్షేమ వారోత్సవాల సందర్భంగా వివిధ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న గురుకుల, సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పనకు కృషి చేయాలన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎటువంటి లోపాలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాలను విజయవంతంగా అమలు చేయడానికి నాగర్‌కర్నూల్ జిల్లా యంత్రాంగం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌వెల్లడించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి అదనపు కలెక్టర్లు అమరేందర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ సంక్షేమవారోత్సవాల నిర్వహణకు ముందస్తుగా విస్తృత స్థాయి ప్రణాళికలు రూపొందించి, అన్ని సంబంధిత శాఖలను సమన్వయం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, వసతి గృహాల వార్డెన్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, కార్యక్రమాల అమలు విధానం, బాధ్యతల విభజనపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించినట్లు చెప్పారు. ప్రతి శాఖ తమ పరిధిలోని కార్యక్రమాలను సమయపాలనతో అమలు చేయాలని ఆదేశించామని వెల్లడించారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల పరిస్థితిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొంటూ, వివిధ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

వార్డెన్లతో నేరుగా చర్చించినట్లు తెలిపారు. కొన్ని చోట్ల విద్యార్థుల సంఖ్య సామర్థ్యాన్ని మించిపోవడం గమనించి, అదనపు వసతులు కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వివరించారు. తాగునీరు, విద్యుత్, పరిశుభ్రత, భద్రత వంటి అంశాల్లో ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, సంక్షేమ వసతి గృహాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. సంక్షేమ వారోత్సవాల రోజువారీ కార్యక్రమాల వివరాలను తెలియజేస్తూ, ఈనెల 20న జిల్లా స్థాయిలో సమావేశం నిర్వహించి వివిధ సంక్షేమ పథకాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. 21న వసతి గృహాల్లో చదివి వెళ్లిన పూర్వ విద్యార్థులకు మండల స్థాయిలో కెరీర్ గైడెన్స్ కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్ దిశను స్పష్టంగా చూపించేలా నిపుణులతో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 22న వసతి గృహాలలో మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని, తాగునీటి సౌకర్యం, విద్యుత్, సీసీ కెమెరాల వ్యవస్థ, పెయింటింగ్, మరుగుదొడ్ల మరమ్మతులు వంటి పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు.23న సంక్షేమ గురుకుల పాఠశాలల్లో తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించి విద్యార్థుల ప్రగతి, సమస్యలపై చర్చించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇక 24న ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్మెంట్) కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు ఏటిసీలకు తీసుకెళ్లి ఉపాధి అవకాశాలపైమార్గదర్శనం అందించనున్నట్లు తెలిపారు.యువతకు ఉపాధి అవకాశాలు విస్తరించేలా ఈకార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. 25న జిల్లా స్థాయిలో అచ్చంపేట వద్దవసతి గృహాల విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఆహార భద్రత, ఆరోగ్య పరిరక్షణపై -మిగతా4లో..

## పొరపాట్లు లేకుండా జనగణన ప్రక్రియ నిర్వహించాలి

■ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్18, ప్రభాతవార్త:** జనగణన ప్రక్రియలో పాల్గొనే ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు వారికి ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా జనగణన ప్రక్రియ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం మర్రికుంటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రారంభమైన ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్ల శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ జనగణన లో పాల్గొనబోయే ఎన్యుమరేటర్లకు పలు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జనగణన ప్రక్రియలో పాల్గొనే ఎన్యుమరేటర్లు,సూపర్వైజర్లు వారికి ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని, ఎలాంటి తప్పులు లేకుండా జనగణన ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. ఎన్యుమరేటర్లు క్షేత్రస్థాయికి వెళ్లే ముందు తమకు అందజేసిన హౌస్ లిస్టింగ్ బ్లాక్ మ్యాప్ ఆధారంగా హద్దులను ముందస్తుగా తనిఖీ చేసుకోవాలని సూచించారు.ఎవరి పరిధిలో వారే జనగణన ప్రక్రియ నిర్వహించాలని సూచించారు.ఒక కిచెన్ ఆధారంగా ఒక హౌస్ హోల్డ్‌ని నిర్ణయించాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. జనగణన



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్

కు వెళ్ళినప్పుడు ప్రజలు సమాచారం ఇవ్వడంలో ఇబ్బందులకు గురి చేస్తే, వారి యొక్క వ్యక్తిగత సమాచారం ఎక్కడ వినియోగించడం జరగదని కేవలం జన గణన కోసం మాత్రమే తీసుకోవడం జరుగుతుందని వారికి తెలియజేయాలన్నారు. ఒకే ఇంటికి ఇద్దరు ఎన్యూమరేటర్లు వెళ్లి డబల్ ఎన్యుమరేషన్ ఎట్టి పరిస్థితుల్లో జరగడానికి వీల్లేదని సూచించారు. సిపిఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ట్రైనర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్‌ల నుంచి రవాణాకు ఆన్‌లైన్ అనుమతులు ఇవ్వాలి

- నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నారాయణపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లాలో ఇసుక లభ్యత ఉన్న ప్రాంతాల నుంచి రవాణాకు ఆన్‌లైన్ అనుమతులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న ఇసుక రీచ్‌లకు తోడు మరో పది రీచ్‌లను గుర్తించి ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లెవెల్ సాండ్ కమిటీ (డీఎల్ఎస్‌సీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్కూరు పరిధిలోని నాలుగు రీచ్‌లతో పాటు ఉట్కూర్ మండలంలోని నాగిరెడ్డి పల్లిరీచ్ నుంచి మన ఇసుక-మన వాహనం విధానంలో ఇసుక రవాణాకు ఆన్‌లైన్ అనుమతులు ఇస్తున్నామని తెలిపారు. ఇకపై జిల్లాలో గుర్తించిన మరో పది రీచ్‌ల నుంచి కూడా రవాణాకు అనుమతులు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆయా రీచ్‌లకు కేఎంఎల్ మ్యాపింగ్ చేసి, రెవెన్యూ, మైనింగ్, భూగర్భ జలవనరులు,నీటిపారుదల శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించి పది రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అమ్మికుంట,నేరేడుగాం,సంగంబండ, మిశ్రిఫా, రాకొండ (చెక్‌డ్యామ్) ప్రాంతాల్లో కూడా ఇసుక లభ్యతపై క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలని సూచించారు.గతంలో 21 రీచ్‌లు ఉండగా ప్రస్తుతం -మిగతా4లో..

## ఉకశెట్టి బ్రిడ్జిపై రాకపోకలు ప్రారంభం

**మదనాపురం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మదనాపురం సమీపాన ఉకశెట్టి బ్రిడ్జ్‌వంతెన పూర్తయి శనివారం నుంచి రాకపోకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ మహదేవన్ గౌడ్ నాయకులతో కలిసి బ్రిడ్జిని సందర్శించి ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ నాయకులు అసమర్థత వల్ల బ్రిడ్జి పనులు చేపట్టకపోవడం అమాయకులు గల్లంతై ఐదుగురు ప్రాణాలు పోగొట్టుకున్నారు అన్నారు.ఇక్కడ ప్రజలు రవాణా ఇబ్బందులను దృష్టితో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మట్టి అప్రోచ్ రోడ్డు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ప్రభుత్వ నుండి నిధులు మంజూరు చేయించి వేగవంతంగా పూర్తి చేశారు.గత ప్రభుత్వం హయాంలో పిల్లర్లకే పరిమితమైంది.వనపర్తి ఆత్మకూరు రాకపోకల ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే గెలిచిన వెంటనే నిధులు మంజూరు చేయించి వేగవంతంగా పూర్తి చేశారన్నారు. ఈ కార్యక్రమంలోబౌసింగ్ తండాసర్పంచ్ సీతారాం నాయక్, బ్రహ్మయ్య,ఆచారి, కురుమూర్తి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



ఊకశెట్టి వాగుపై రాకపోకలు ప్రారంభమైన దృశ్యం

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**ఆత్మకూర్ ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని పెట్రోల్ బంక్ మరియు హెచ్.పీ గ్యాస్ గోడౌన్లలో అగ్ని ప్రమాదాల నివారణ పై ఆత్మకూర్ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన నిర్వహించారు. ఈనెల14 నుండి20వ తేదీ వరకు కొనసాగుతున్న అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శనివారం రోజు ఆత్మకూరు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఎల్పిజి గ్యాస్ గోడౌన్ ఆవరణలో అగ్నిమాపక శాఖ అధికారి సంజీవరెడ్డి అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు తీసుకోవాల్సినజాగ్రత్తలపై పలువురికి వివరంగా తెలియజేశారు. బహిరంగ ప్రదేశాలలోనే కాకుండా వంటింట్లో కూడా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలువురికి తెలియజేయడం పట్ల ఎల్పిజి గ్యాస్ వినియోగదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. పెట్రోల్ బంక్ పరిసర ప్రాంతాలలో కూడా అగ్ని ప్రమాదాలు కొనసాగినప్పుడు ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అటు బంకు యజమానులకు ఇటు వినియోగదారులకు చిన్నంగా వివరించడం పలువురిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది కృష్ణ, భాను చందర్, నరసింహారెడ్డి, వెంకటేష్ తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

## శ్రీఆంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణం కోసం విరాళాలు



శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణం కొరకు విరాళాలు అందజేసిన దాతలకు సన్మానం

**అమరచింత ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ పునర్నిర్మాణానికి సహాయం చేయడం దేవుడిచ్చిన అదృష్టంగా భావిస్తామని గద్వాల్ చేనేత జెర్రీ చీరల వ్యాపారవేత్త మహంకాళి శ్రీనివాసులు, డాక్టర్ అక్కల సీతారాంగౌడ్, వంగూరు అచ్యుతారెడ్డి, మోదీమనో హరాజు అన్నారు. శనివారం అమరచింత మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీకి మహంకాళి శ్రీనివాసులు 1,16,000, డాక్టర్ సీతారాంగౌడ్ 1,00000, వంగూరు అచ్యుతారెడ్డి 1,16,000,మోదీ మనోహరాజ్ 51000 వేలు విరాళాలు అందజేశారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలను శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దాతలకు శాల్వలతో ఘనంగా సన్మానించారు. శ్రీఆంజనేయ స్వామిదేవాలయ పునర్నిర్మాణం కొరకుఉద్యోగులు,వ్యాపారవేత్తలు శ్రీఆంజనేయస్వామి దేవాలయం పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని శ్రీఆంజనేయస్వామి దేవాలయ కమిటీ మీరు ఆకులు తాటికొండ రమేష్, ఏకే వెంకటేశ్వర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, జాలి నరసింహులు, కొట్టం వెంకటరెడ్డి కోరారు.

## కో అప్షన్ సభ్యుల నియామకానికి దరకాస్తుల ఆహ్వానం

**గద్వాల ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** తెలంగాణ మునిసిపాలిటీ నిబంధనల ప్రకారం పురపాలక సంఘం గద్వాల పరిధిలో కోఆప్షన్ సభ్యుల నియామకం చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పురపాలక కమిషనర్ జానకిరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. పురపాలక సంఘం గద్వాల పరిధిలో కోఆప్షన్ సభ్యులుగా నియమించబడే వారిలో, ప్రత్యేక పరిజ్ఞానం లేదా అనుభవం కలిగి ఉన్న ఇద్దరు సభ్యులలో కనీసం ఒకరు మహిళ అయి ఉండాలి. అదేవిధంగా, అల్పసంఖ్యాక వర్గమునకు చెందిన ఇద్దరు సభ్యులలో కూడా కనీసం ఒకరు మహిళ అయి ఉండడం తప్పనిసరి అని తెలిపారు.1. ప్రత్యేక పరిజ్ఞానం లేదా అనుభవం కలిగి ఉన్న సభ్యుడిగా కోఆప్షన్ చేసుకోవడానికి కావలసిన అర్హతలు:పురపాలక సంఘం గద్వాల ఓటర్ల జాబితాలో నమోదయి ఉండాలివయస్సు21 సంవత్సరాలు పూర్తి చేసి ఉండాలి.మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చైర్పర్సన్ మేయర్ వైస్ చైర్మన్ డిప్యూటీ మేయర్ లేదా సభ్యునిగా ఐదు సంవత్సరాల పని చేసిన వ్యక్తి (లేదా)పురపాలక పరిధిలో ఉన్న ఏదైనా గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డుసభ్యుడుగా అయినాఅయిఉండాలి.పురపాలక సంఘంస్టాండింగ్ కౌన్సిల్ గా మూడు సంవత్సరములు పనిచేసిన న్యాయవాది ఉండాలి.(లేదా)రాష్ట్రం లేదా కేంద్రం ప్రభుత్వం కింద గెజిటెడ్ పదవిని నిర్వహించి ప్రత్యేక పరిజ్ఞానం అనుభవం ఉండి పదవి విరమణ చేసిన వ్యక్తులై ఉండాలి. 2. అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన సభ్యులుగా కోఆప్షన్ చేసుకోవడానికి కావలసిన అర్హతలు:అభ్యర్థి గద్వాల పురపాలక సంఘం పరిధిలో నివసించి ఉండాలి.వయస్సు 21 సంవత్సరాలు పూర్తి చేసి ఉండాలి.మైనారిటీ వర్గానికి చెందినవారై ఉండాలి.స్థానిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి. పై అర్హతలు కలిగి ఉండి ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తులను అవసరమైన పత్రాలతో కలిసి ఈనెల 18 నుండి 23వ తేదీ సాయంత్రం 5.00 గంటల వరకుపురపాలక సంఘం గద్వాల కార్యాలయంలో సమర్పించవలసిందిగా కోరుతున్నారు. గడువు తర్వాత అందిన దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోబడవని పురపాలక కమిషనర్ ప్రకటన ద్వారా తెలియజేశారు.

## విఠలాపూర్‌లో 33/11 కేవీ సబ్ స్టేషన్ ప్రారంభం



33/11 కేవీ సబ్ స్టేషన్ ప్రారంభించిన దృశ్యం

**దామరగిద్ద, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలంలోని విఠలాపూర్ గ్రామంలో శనివారం 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. నారాయణపేట్ ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ హనుమంతు, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో నారాయణపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కుంభం శివకుమార్‌రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్సీ నవీన్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ, విఠలాపూర్ రైతుల ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని తెలిపారు. గతంలో విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులకు ఇకపై ఉపశమనం లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఈదప్ప, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శరణప్ప, దామరగిద్ద సర్పంచ్ కనికి రెడ్డి, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్లను అడ్డుకోవడం అత్యంత దుర్మార్గం

### బిజెపి పార్టీ మండల మాజీ అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం ముదిరాజ్

**లింగాల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** దేశ చరిత్రలో మహిళా సాధికారత కోసం కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం ఆ పార్టీ మహిళా వ్యతిరేక ధోరణికి పరాకాష్ట అని బిజెపి పార్టీ మండల మాజీ అధ్యక్షులుయాదగిరి సలేశ్వరంముదిరాజ్ విమర్శించారు. శనివారం లింగాలలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్లకు మోక్షం లభిస్తున్న తరుణంలో, కేవలం రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ అడ్డు తగలడం దేశంలోని కోట్లాది మంది మహిళల ఆకాంక్షలను అవమానించడమేనని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన ద్వారా చట్టసభలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచే చారిత్రక అవకాశాన్ని కాంగ్రెస్ కాలరాసిందన్నారు. బయట మహిళా హక్కుల గురించి మాట్లాడుతూ పార్లమెంటులో మాత్రం బిల్లును అడ్డుకోవడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనమని వాపోయారు.మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు దక్కకుండా చేస్తూ దేశ పరిపాలనలో వారి భాగస్వామ్యాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో మహిళా లోకం తగిన బుద్ధి చెబుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ బిజెపి పార్టీ ప్రజల పక్షాన నిలిచి ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడుతుందని ఉన్నారు.

## మే2కు బీడి కూలి పెంపు చర్చలు వాయిదా

**చిన్న చింతకుంట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** వేయి బీడీలకు రూ.400 బీడీ కూలి పెంపు చర్చలు మే నెల2 కు వాయిదా పడినట్లు కార్మిక సంఘాల నేతలు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని హిమాలయ రెస్టారెంట్‌లో బీడీ యజమానులు విష్ణువర్ధన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వసీమ్ సెట్ లతో కార్మిక సంఘాల నేతలు చర్చలు జరిపారు. ప్రస్తుత పరిస్థితులు బాగా లేనందున మార్కెట్‌లో బీడీ రేటు ను పెంచుకోలేదని కాబట్టి వేతనాలు పెంచే పరిస్థితి లేదని బీడీ యజమాన్యాలు కార్మిక సంఘాల నేతలకు తమ అభిప్రాయాలను తెలిపారు. ఈ అభిప్రాయాలను కార్మిక సంఘాల నేతలు ఆమోదించలేదు. ఎట్టి పరిస్థితుల్లో బీడీ కూలి రూ. 400 పెంచాల్సిందేనని ఖ రాకండిగా కార్మిక సంఘాల నేతలు తేల్చి చెప్పారు. మే 2కు చర్చలను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఈ చర్చలలో టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు కే. సూర్యం, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండన్న ,ప్రధాన కార్యదర్శి దేవదానం, కోళ్ల వెంకటన్న, పి.అరుణ్ కుమార్, సి.రాజు, సిఐటియు జిల్లా నాయకులు మహమూద్, వేణుగోపాల్, ఏఐటియుసి నాయకులు శ్యాంసుందర్, టిఎఫ్ టియు జిల్లా నాయకులు ఖలీల్, యాదగిరి, టిఎన్‌టియుసి జిల్లా నాయకులు అబ్రహం తో పాటు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, తిలకిస్తున్న అదనపు కలెక్టర్లు, అధికారులు

**గద్వాల ఏప్రిల్ 18,ప్రభాతవార్త:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 20 నుంచి 26 వరకు నిర్వహించే సంక్షేమ వారోత్సవాలను సంబంధిత అధికారులు విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు అన్నారు.99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించే సంక్షేమ వారోత్సవాలపై శనివారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూవారం పాటు నిర్వహించే ఆయా కార్యక్రమాల షెడ్యూల్ ఇప్పటికే ప్రకటించినందున దాని ప్రకారం నిర్వహించాలన్నారు. వసతి గృహాల విద్యార్థులకు క్విజ్, ఉపన్యాసం, చిత్రలేఖనం, తదితర పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయాలన్నారు.ఆయా వసతి గృహాల్లో మైనర్ రిపైర్స్ గుర్తించి ప్రతిపాదనలు చేసి పంపాలన్నారు. యువతకు ఉపాధి అవకాశాలపై, నైపుణ్యాభివృద్ధిపై అవగాహన కలిగించడమే కాక వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియనుకూడా వేగవంతం చేయాలని సూచించారు.గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వీసీ అనంతరం అదనపు కలెక్టర్లు జిల్లా అధికారులతో మాట్లాడుతూ మండలాల ప్రత్యేక అధికారులు వారోత్సవాల్లో పాల్గొని విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులకు సహకరించాలన్నారు. ఆయా వసతి గృహాల్లో ఉండే సమస్యలపై ఫోటోలు తీసి, పరిష్కరించాక కూడా ఫోటోలు తీసుకొని బిఫోర్,ఆఫ్టర్ ఛాయాచిత్రప్రదర్శన ఏర్పాటు చేయాలన్నారు. ఆయా కార్యక్రమాల బ్యానర్లను తప్పకుండా ప్రదర్శిస్తూ షెడ్యూల్ ప్రకారం ప్రోగ్రామ్స్ నిర్వహించాలన్నారు.పేరెంట్స్ మీటింగ్‌ల సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపైవిద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, డిడబ్ల్యుఓ సునంద, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెది ఆర్భాటాల పాలన

- రెండేళ్ల నాల్గు నెలల్లో ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదు
- పాతపథకాలకు కొత్తపేర్లతో గారడి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేతల విమర్శలు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు

**భూత్పూర్,ఏప్రిల్18,ప్రభాతవార్త:** గత ఎన్నికల ముందు అమలుకు నోచని హామీలతో ప్రజల్ని మభ్యపెట్టి గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన రెండేళ్ల నాల్గునెలల పాలనలో ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు.ఎన్నికల ముందు ప్రజలకు 420హామీలిచ్చి నెరవేర్చ లేక పోయిందని అన్నారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో పాటు తమ పార్టీ నేతలుహరీశ్‌రావు,కేటీఆర్‌లను విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకుని పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదని, హామీల పాలనని విమర్శించారు.శనివారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ అధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్ గౌడ్,సింగిల్ విండో మాజీ చైర్మన్ కదిరె అశోక్‌రెడ్డితో పాటు పార్టీ సీనియర్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,టీఎంగౌడ్,మనెమోని సత్యనారాయణ, మేకల సత్యనారాయణలు మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టి అమలు చేసిన పథకాలకు కొత్తపేర్లు పెట్టి ప్రజలను మరోసారి మోసం చేసేందుకు కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో లక్షల కోట్లు అప్పులు చేసిందని చెప్పుకుంటూ వస్తున్న కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు,నాయకులు ఆలక్షల కోట్లు ప్రాజెక్టులకు,రైతుల బాగోన్నతికి రైతు బంధు వంటి బృహత్తర పథకాలకేనని గుర్తించాలని సూచించారు.తమ పార్టీ అధినేత,మాజీ సీఎం కేసీఆర్ అమలు చేసిన రైతు బంధును ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయడంలేదని,ఆరుగాలం శ్రమించి రైతు పండించిన సన్న వరిధాన్యానికి గత యాసంగి పంటకు రు.500లు బోనస్ పూర్తిస్థాయిలో ఇవ్వలేదని, గతేడాది వర్షాలకు రైతులు నష్టపోయిన పంటకు నష్టపరిహారి ఇవ్వలేదని అన్నారు.90శాతం పనులు పూర్తయిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు ఎందుకు చేపట్టడం లేదని వారుప్రశ్నించారు.తమ హయాంలో నిర్మాణాలు పూర్తి చేసుకుని నేడు కళకళలాడుతున్న ప్రాజెక్టులు,కలెక్టరేట్లు,మెడికల్ కాలేజీలు,సెక్రటేరియట్ కాంగ్రెస్ నాయకులకు గుర్తుకు రావడంలేదా వారు ప్రశ్నించారు.రైతులు,మహిళలు,ప్రజల సంక్షేమం కోసం మాజీ సీఎం కేసీఆర్ పలు పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని, నిమిషం పాటు కూడా విద్యుత్ కోత లేదని,కాంగ్రెస్ పాలనలో వేళాపాళ లేకుండా విద్యుత్ అంతరాయమేర్పడుతోందని, ప్రజలు, రైతులకు కరెంట్ కష్టాలు తప్పడంలేదని వారు ఆరోపించారు. ఇకనుంచైనా కాంగ్రెస్ మంత్రులు,ఎమ్మెల్యేలు,నాయకులు బీఆర్ఎస్‌ను విమర్శించడం మానుకుని ప్రజా సంక్షేమ పథకాల పట్ల దృష్టిని సారించి ప్రజలకు సుపరిపాలన అందించాలని అన్నారు.మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం పట్టణ ఉపాధ్యక్షుడు,మున్సిపాలిటీ నాల్గోవార్డు కౌన్సిలర్ గడ్డం ప్రేమ్‌కుమార్,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తూము శ్రీనివాస్‌రెడ్డి,పార్టీ పట్టణ అధ్యక్షుడు సత్తూర్ సురేష్‌గౌడ్,మైనార్టీ నాయకుడు మొహ్మద్ సాధిక్,గడ్డం రాములు,ఆకుల వెంకటయ్య,గొడుగు వెంకటరాజు, కర్వెన బాల్‌రెడ్డి,సత్తూర్ రాకేష్‌గౌడ్,సత్తూర్ తిరుపతయ్యగౌడ్, యాదిరెడ్డి,ఆకుల రాములు,మాలవిఠల్‌దాస్ వెంకటేష్ పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేపై విమర్శలు తగదు

### బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**దేవరకద్ర, ఏప్రిల్18 ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పై వల్గర్‌గా మాట్లాడడం సరికాదని, సోషల్ మీడియా గ్రూప్లో పోస్టులు చేయడం సరికాదని,అనుచిత వ్యాఖ్యలు పెట్టడం సరికాదనిబిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ అన్నారు. శనివారం మాజీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ స్వగృహంలో బిఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఇటీవల దేవరకద్ర నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మరియు అధికార పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే పై విమర్శలు స్థాయికి మించి ఉన్నాయని అన్నారు. ప్రజలకు సేవ చేసిన నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో పరస్పర గౌరవంఉండాలని వ్యక్తిగత విమర్శలు చేయకుండా అభివృద్ధి అంశాలపై చర్చలు జరపాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే సేవలను గుర్తించుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికార పార్టీ నేతలకు శాసనసభ్యులకు హితవు పలికారు. రెండున్నర సంవత్సరాలయింది మీరు అధికారం ఎక్కి కౌకుంట్ల మండలం మీకు మెజార్టీ ఇచ్చింది కదా, ఇంతవరకు మండల ఆఫీస్ కట్టిండ్రా, ఎమ్మార్వో ఆఫీస్ కట్టిండ్రా, పోలీస్ స్టేషన్ డివైడ్ చేశారా ఏమీ చేయలేదు. మేము చేసిన దానికే మీరు ప్రారంభోత్సవం చేస్తున్నారు. అవి చేశాం ఇవి చేశామని ప్రజలకు చెప్పున్నారన్నారు. చిన్న రాజమూరు గుడికి మీరు ఒక్క రూపాయి అన్న ఇచ్చారా ఏమీ ఇవ్వలేదు. మేము కోటి రూపాయలు ఇచ్చాము. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో దేవరకద్ర కు ఎన్నో అభివృద్ధి పనులు చేశాము. ఇంకోసారి మా ప్రభుత్వం గురించి మా మాజీ ఎమ్మెల్యే గురించి మాట్లాడడం సరికాదని మాజీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ అన్నారు. అదేవిధంగా పిఎసిఎస్ మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పైఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి,వారి అనుచరులు విమర్శలు తగదని, ఒకసారి జడ్పిటిసిరెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా స్వతహాగా సివిల్ ఇంజనీర్ కాంట్రాక్టర్ అంతటి గొప్పనేతను పట్టుకొని స్థాయికి మించి విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించడం నాయకుల ప్రాథమిక కర్తవ్యం అని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి,మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ దోబ్బలి అంజనేయులు, మాజీ ఉప సర్పంచ్ కురవ రాందాస్, చర్మారెడ్డి, పట్టణ అధ్యక్షులు బాలరాజ్, కొండారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి,బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జరిమానాల కంటే ట్రాఫిక్ నియమాలు పాటించడమే ముఖ్యం

● పట్టణ ఎస్సై హరిప్రసాద్ ● విద్యార్థులను తరలించే ప్రైవేట్ బస్సు, ఆటో డ్రైవర్లకు అవగాహన



ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**వనపర్తి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత వారోత్సవాల భాగంగా 6వ రోజు శనివారం జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డే సందర్భంగా పట్టణ ఎస్సై హరిప్రసాద్ ప్రైవేట్ స్కూల్, కళాశాలల బస్సుల డ్రైవర్లు, విద్యార్థులను తరలించే ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ ఎస్సై హరిప్రసాద్ మాట్లాడుతూ పిల్లలను సురక్షితంగా పాఠశాలలకు, గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల ముఖ్య బాధ్యతని స్కూల్ బస్సులు, ఆటోలు నడిపేడ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని అధిక వేగం,ఓవర్‌లోడింగ్, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని హెల్మెట్, సీట్‌బెల్ట్ వంటి భద్రతా చర్యలు పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు.జరిమానాల కంటే అవగాహన ముఖ్యమని జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డే లక్ష్యం జరిమానాలు విధించడం కాదని, డ్రైవర్లలో బాధ్యతాభావం పెంపొందించడమే ప్రధాన ఉద్దేశమని అవగాహన ద్వారా మాత్రమే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని ఎస్సై అన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు - ప్రజలకు ఊరట



చలివేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

**దామరగిద్ద, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** తీవ్ర వేసవి వేడిని దృష్టిలో ఉంచుకొని దామరగిద్ద మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో డా. బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని శనివారం సర్పంచ్ కనికిరెడ్డి, ఉపసర్పంచ్ సత్తి సత్యనారాయణ, సంఘం అధ్యక్షుడు మన్నె సురేష్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కనికిరెడ్డి మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయమన్నారు.ఇటువంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగించాలని కోరారు. అంబేద్కర్ యువజన సంఘానికి తాను ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అంబేద్కర్ యువజన సంఘ సభ్యులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బక్కనర్సప్ప, వార్డు సభ్యులు ఏర్పుల బాబు, గ్యాంగ్ హనుమంతు, బోరు యంకప్ప, ఏర్పుల రాజు, కవిత, అనురాధ, నాయకులు బర్ల జోషి, హనుమంతు, బక్క మాణిక్యప్ప, వై.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండోయూఎస్ ట్రేడ్ డీల్‌ను రద్దు చేయాలని ధర్నా



నిరసన తెలుపుతున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

**దేవరకద్ర, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** దేశ ప్రయోజనాలను అమెరికా చేతిలో తాకట్టు పెట్టి భారత ప్రజలకు ప్రత్యేకించి రైతులకుఅన్యాయం చేస్తూ ఆదానికి మేలు చేసే ఇండో యూఎస్ ట్రేడ్ రద్దు చేయాలని పెద్ద ఎత్తున పాల్గొని దేవరకద్ర నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సివాంత్‌రెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవేజ్ అహ్మద్,దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధీర్‌రెడ్డి లక్ష్మీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో దేవరకద్ర నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు ఇందిరాపార్క్ వద్ద ధర్నా చౌక్ లో ఇందిరాపార్క్ నుండి పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గోవర్ధన్‌నాయి, భూత్పూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూపతిరెడ్డి,మూసాపేట్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు రవి కుమార్, చిన్నచింతకుంట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొత్తపల్లి రంజిత్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు వగుల ఇన్సెంట్, దేవరకద్ర నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ రమేష్, ఆంజనేయులు సోషల్ మీడియా కోఆర్డినేటర్ కార్తీక్, బ్రహ్మయ్య, శివప్రసాద్, శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**గద్వాల ఏప్రిల్ 18,ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని టి.టి డి కళ్యాణ మండపం సమీపంలో రెడ్డి సేవా సమితి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.ఈ వేసవిలో ప్రజలకు అండగా వుంటూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం పై ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్పర్సన్ జయలక్ష్మి నర్సింహులు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్వ నల్ల హనుమంతు, మాజీ చైర్మన్లు గట్టు తిమ్మప్ప, మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంధాలయం మాది చైర్మన్ జంబూ రామన్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, వైస్ చైర్మన్ శంకర్, కౌన్సిలర్స్ మాజీ కౌన్సిలర్స్, రెడ్డి సేవాసమితి జిల్లా అధ్యక్షుడు రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్వేతా విద్యా మందిర్ విద్యాలయంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**కోయిల్ కొండ ఏప్రిల్18, ప్రభాతవార్త :** కోయిలకొండ మండలం పారుపల్లి గ్రామంలో గల శ్వేతా విద్యా మందిర్ విద్యాలయంలో శనివారం యూకేజీ విద్యార్థులు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు పండుగ వాతావరణంలా తలపించాయి. ఈ కార్యక్రమా నికి పాఠశాల చైర్మన్ డాక్టర్ నరేందర్, పాఠశాల ప్రిన్సిపాల్ సుహార విచ్చేసి చిన్నారి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ప్రతి సంవత్సరం యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్స్, ప్రోగ్రెస్ కార్డ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎండల తీవ్రతపై కూలీలు అప్రమత్తంగా ఉండాలి

**నవాబుపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** ఎండల తీవ్రతతో ఉపాధి హామీ కూలీలు అప్రమత్తంగా ఉండాలని మండల అధికారులు జయరాం నాయక్ జ్యోతి అన్నారు. శనివారం రామ్ సింగ్ తాండలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన వారు మాట్లాడుతూ వేసవికాలంఎండలు ఎక్కువగా ఉంటున్నందున ఉదయం పూటనే వచ్చి పనులు పూర్తిచేసుకోవాలని అన్నారు. వడదెబ్బకు గురికాకుండా ఉండాలని కూలీల హాజరు పక్కాగా ఉండాలని వారికి కావలసిన కనీస వసతులు కల్పించాలని అంశాలపై చర్చించి పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు ఉన్నారు.

## పరిశుభ్రతకు ప్రాధాన్యం

**మద్దూర్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** మద్దూరు మండలం ఖాజీపూర్ గ్రామంలో శనివారం రోజు 1వ వార్డులో డ్రైనేజీలు మూసుకుపోవడంతో సమస్యలు తలెత్తిన నేపథ్యంలో సర్పంచ్ యం.సాయప్ప స్వయంగా శుభ్రపరిచే కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డు మెంబర్ బి. శాంత్ కుమార్, పారిశుధ్య కార్మికులతో కలిసి డ్రైనేజీలోని మురుగు తొలగించారు. ఈ సందర్భంగా గ్రామ పరిశుభ్రత అందరి బాధ్యత అని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామస్తులు ఈ చర్యను అభినందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, గోవిందు, సి.బీములు, యండి.ఖాజా, యం.లాలు, వెంకటప్ప, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**మాగనూర్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** యాసంగి సీజన్ లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రజా ప్రభుత్వంవరికొనుగోలు ప్రారంభించింది. శనివారం మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మందిపల్లి, గురవ్ లింగంపల్లి, ఉజ్జల్లి,నేరడగం, నేరడగందొడ్డి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మాగనూర్ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ మంత్రి ఆదేశాలతో ప్రారంభించినట్లు తెలిపారు. కర్ణాటకలోని దళారులకు, మిల్లర్లకు అతి తక్కువ ధరకు వడ్లు అమ్ముకొని నష్టపోవద్దని రైతులను కోరారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు ధరకురైతులు వడ్లను అమ్ముకొని లాభాలతో రైతు సుభిక్షంగా ఉండాలనిఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు, మక్తల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్‌లింగం, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి,శివరాంరెడ్డి, గ్రామాలలోని ప్రజాప్రతి నిధులు, ఏపిఎం జీవరత్నం, ఆంజనేయులు, కురుమయ్యతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో జాగృతి విద్యార్థుల ప్రభంజనం

- విద్యార్థులను ఘనంగా సన్మానించిన బీజేపీ నాయకులు
- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి



**వనపర్తి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** ఐపిఇ 2026 ప్రథమ,ద్వితీయ సంవత్సరం ఫలితాలలో పట్టణంలోని జాగృతి కళాశాలవిద్యార్థులు రాష్ట్ర స్థాయిలో 1 బైపిసిలో ఉజ్మా హజారా 438/440 మార్కులతో 2వ ర్యాంకును, అదే విధంగా ॥ బైపిసిలో బీ. అనుష 994/1000 మార్కులతో ఉమ్మడిజిల్లా ఫస్ట్ ర్యాంకును సాధించి మరొకసారి వనపర్తిలో ప్రతిభ చాటారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యంగారి ప్రభాకర్‌రెడ్డి జాగృతి కళాశాల విద్యా ర్థులను ఘనంగా సన్మానించారు.ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో కార్పొరేట్ స్థాయి మార్కులతో, స్టేట్ ర్యాంకులను, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఫస్ట్ ర్యాంకులను సాధిస్తూ ఉమ్మడి జిల్లాలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నందుకు జాగృతి కళాశాల విద్యార్థులను అభినందించారు.జెఇఇ మెయిన్స్ 2026 సెషన్1 సిహెచ్ అర్జున్. 91.69 శాతంతో అగ్రగామిగా నిలవడం జరిగింది అని కొనియాడారు. జిల్లాలో ఇంటర్ విద్యలో ఐపిఇ మార్కులతో పాటు జెఇఇ, నీట్, ఎప్‌సెట్‌లలో కూడా కార్పొరేట్ కళాశాలలకు దీటుగా జాగృతి కళాశాల నిలవడం ఎంతో సంతోషంగా ఉంది అని జాగృతి కళాశాల ప్రిన్సిపల్ డా. అంబటి వినోద్‌కుమార్‌ను యజమాన్యసభ్యులు భాస్కర్, శ్యామ్ కుమార్, సత్యనారాయణను ప్రత్యేకంగా అభినందించారు.స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు గోపినాథ్ ఆచార్య వెండి పెన్నులు, తెలంగాణ చరిత్ర పోటీ పరీక్షల పుస్తకాలు బహుకరించారు.ఈ కార్యక్రమంలో లోకనాథ్ రెడ్డి, రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి, నక్క మహేష్ యాదవ్, గోపినాథ్ ఆచారి, కొమ్ము శ్రీను, పవన్, పెద్దిరాజు, చెన్నరాయుడు, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన 6వ వార్డు ఉప ఎన్నిక

### పోలింగ్ శాతం 89.06గా నమోదు



ఓటు హక్కును వినియోగించుకుంటున్న ఓటర్లు

**మక్తల్ టౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు వాయిదా పడ్డ ఎన్నిక శనివారం నాడు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ ఫణింద్రరెడ్డి పోలింగ్ కేంద్రాన్ని స్వయంగా పరిశీలించి ఎన్నికల సరళి ప్రశాంతంగా నిర్వహించాలని అడిషనల్ పోలీసు అధికారులకు సూచించారు. కలెక్టర్ తో పాటు ఎస్పీ వినీత్ కౌర్,సిఐ రామ్ లాల్,ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి అడిషనల్ కలెక్టర్ తో పాటు ఉన్నారు.పోలింగ్ ముగిసే శనివారం సాయంత్రం సమయానికి మొత్తం 1453 ఓటర్లు ఉండగా, పురుషులు 680, స్త్రీలు 614, మొత్తం ఓటర్లు 1294 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 89.06 గా నమోదయింది. ఈ ఉపఎన్నికలో మృతి చెందిన బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహాదేవప్ప సతీమణి సత్యమ్మ బీజేపీ తరఫున పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎరుకలి మారెప్ప, బీఆర్ఎస్ అభ్యర్థిగా మొగులప్ప బరిలో ఉన్నారు.

## 20న హిందూ సమ్మేళనం

**చిన్న చింతకుంట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** ఈనెల 20న మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆత్మీయ హిందూ సమ్మేళన సమితి సభ్యులు తెలిపారు. హిందూ సంస్కృతి ,సంప్రదాయాలను కాపాడుతూ హిందూ సమాజాన్ని చైతన్య పరిచేందుకు ఈ సమ్మేళనం ఎంతో దోహదపడుతుందని సమితి సభ్యులు తెలిపారు. గడపలోనే కులం గడప దాటితే హిందువులమనే నినాదాన్ని తీసుకెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ హిందూ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీశివానంద ఆశ్రమం,ఉత్తర కాశి హిమాలయాలు శ్రీబ్రహ్మచారి చిత్స్వ రూపానంద స్వాములు,ముఖ్య వక్తగా అఖిలభారతీయ సహధర్మ జాగరణ ప్రముఖ్‌ఏలే శ్యాంజి హాజరవుతున్నట్లు తెలిపారు.ఈహిందూ సమ్మేళనానికి కుటుంబ సమేతంగా హాజరై హిందూ ఐక్యత, సమరసతను చాటి విజయవంతం చేయాలని ఆత్మీయ హిందూ సమ్మేళన సమితి సభ్యులు కోరారు.

## పట్టుబడిన ఆఫ్లైన్ ఇసుక ట్రాక్టర్లు



పోలీస్ స్టేషన్ ఆవరణలో పట్టుబడిన ఆఫ్‌లైన్ ఇసుక ట్రాక్టర్లు

**ఉప్పునుంతల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** మండలంలోని దుందుభి వాగు నుంచి శనివారం విచ్చలవిడిగా నడుస్తున్న ఆఫ్‌లైన్ ట్రాక్టర్లను అడ్డుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. పట్టుబడిన ఆఫ్‌లైన్ ట్రాక్టర్ యజమానులు కుంటి సాకు సమాధానం చెప్పుతూ ఏకంగా అధికారులను తప్పుదారి పట్టిస్తున్నారు. ముఖ్యంగా శనివారం దుందుభి వాగులో విధులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని శనివారం మండలంలోని దుందుభి వాగు నుంచి నడిచిన ఆఫ్‌లైన్ ట్రాక్టర్ల పై చర్యలు తీసుకుంటూ నిఘా విభాగం విఫలం చెందడంతో వారి పట్ల కఠినమైన చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో ఇలాంటి అక్రమంగా ఇసుక ట్రాక్టర్లు నడిచే అవకాశం ఉండదని చెప్పవచ్చు.

## పదవి విరమణ పొందిన ఉద్యోగులు సామాజిక సేవలో భాగస్వాములు కావాలి

**బిజినేపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు సామాజిక సేవల్లో భాగస్వామ్యులు కావాలని మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ సూచించారు. పాలెం లోని తోటపల్లి సుబ్రమణ్యం మెమోరియల్ హైస్కూల్ (టీఎస్ఎం హెచ్ఎస్)లో శనివారం గోపాల స్వామి అనే ఉపాధ్యాయుడు 40 సంవత్సరాల పాటు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి పదవి విరమణ పొందారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఏయిడెడ్ స్కూల్ కావడంతో ఒకే పాఠశాలలో 40 ఏండ్ల పాటు ఈప్రాంత విద్యార్థులకు డ్రాయింగ్లో నైపుణ్యం నేర్పించడంతో ఎంతో మంది ఆర్టిస్టులుగా, సివిల్ ఇంజనీయర్ చదువుల్లో ప్లానింగ్ డ్రాయింగ్ కు తోడ్పాటు అందించాయని కొనియాడారు. ఉపాధ్యాయుడిగానే కాకుండా ఆలయ అభివృద్ధిలో, గ్రామాభివృద్ధిలో చురుకుగా ఉన్న గోపాలస్వామి భవిష్యతులో సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బోనాసి రామకృష్ణ, తపస్ జిల్లా అధ్యక్షుడు దెంది రాజారెడ్డి, పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులుహనుమంతరావు, దయానందరావు, గాడి సురేందర్, ఉపసర్పంచ్ శ్రీనివాసులు, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బోనాసిరాంచందర్, గంధం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సునీత, సూర్యకళ, సుగుణ తదితరులు ఉన్నారు.

## ఐకెపి వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**నారాయణపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** నారాయణపేట మండలంలోని లింగంపల్లి, కొల్లంపల్లి, బోయిన్‌పల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు యాసంగి (రబి) సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం సన్న రకాలకు క్వింటాల్‌కు రూ.2389, సాధారణ రకాలకు రూ.2369 చెల్లిస్తున్నట్లు తెలిపారు. అదనంగా సన్న రకాలకు రూ.500 బోనస్ కూడా ప్రభుత్వం అందిస్తున్నట్లు వెల్లడించారు రైతులు దళారులను నమ్మి నష్టపోకుండా మహిళల ఆధ్వర్యంలో నిర్వహించే ఐకెపి కొనుగోలు కేంద్రాల ద్వారా వరిధాన్యాన్ని విక్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు మాధవ రెడ్డి, డైరెక్టర్ శరణప్ప, లింగంపల్లి సర్పంచ్ భాగ్య, కొల్లంపల్లి సర్పంచ్ ముక్కిడిమన్నెమ్మ, బోయిన్‌పల్లి సర్పంచ్‌వెంకటేష్, లక్ష్మీపూర్ సర్పంచ్ మమత, ఏపీఎం నారాయణ, సీసీ లక్ష్మి, ఏఈఓలు అంజమ్మ, సుధాకర్, వీవీఏలు సరిత, రేణుక, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. అలాగే నాయకులు భీమ్ ప్రకాష్, కృష్ణా నాయక్, సురేష్ చారి, జగన్ గౌడ్, గౌసుద్దీన్,జనార్దన్‌గౌడ్, రామ్‌రెడ్డి, సుదర్శన్‌గౌడ్, శేసివెంకటయ్య, సాయిరెడ్డి, సాలె వెంకటయ్య, కుమ్మరిరాజు, మల్లేష్ మరియు గ్రామైక్య సంఘాల ప్రతినిధులు, కమిటీ సభ్యులు హాజరయ్యారు.



## సెన్సస్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

◆ సెన్సస్ సమాచారాన్ని గోప్యంగా ఉంచాలి ◆ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



సెన్సస్ విధులు నిర్వహించే అధికారులకు ఆదేశాలిస్తున్న కలెక్టర్

**గద్వాల ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** సెన్సస్ ప్రక్రియ ఎన్నికలతో సమానమైన ప్రాముఖ్యత కలిగి ఉందని, ఇది కేంద్ర ప్రభుత్వ ముఖ్య కార్యక్రమమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం మల్దకల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ లో గణనకు సంబంధించి సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెన్సస్ విధులు నిర్వహించే వారందరూ బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. సెన్సస్‌లో సేకరించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు వెళ్లకుండా చూడాలని ఆదేశించారు. ఇండ్ల గణనకు సంబంధించి తప్పులు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఏడాది ఇండ్ల గణన పూర్తయితే వచ్చేఏడాది జనాభా గణన చేయడం జరుగుతుందన్నారు.ప్రతి ఎన్యూమరేటర్ తనకు కేటాయించిన బ్లాక్‌పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, మ్యాప్ తయారీకి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సరైన మ్యాప్ ఉంటే సగం పని పూర్తయినట్లేనని తెలిపారు. ఇళ్ల లెక్కింపు (హౌస్ లిస్టింగ్) అత్యంత జాగ్రత్తగాచేయాలని, ఒక్క తప్పు కూడా ఉండకూడదన్నారు.సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియను ఎక్కువగా ప్రోత్సహించాలని, ఈ విషయాన్ని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఆశ, అంగన్వాడి కార్యకర్తలకు తెలియజేయాలన్నారు. ఏప్రిల్ 26 నుంచి మే 10వరకు జరిగే ఇండ్ల గణన ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు.సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్ల పనిని చార్జ్ అధికారులు సమీక్షిస్తూ, మార్గనిర్దేశం చేయాలని, ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనేపరిష్కరించాలన్నారు.సెన్సస్ హ్యాండ్‌బుక్, గైడ్‌లైన్స్ ప్రకారం పనులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ సమయపాలనతో, పారదర్శకంగా, నిబద్ధతతో పనిచేస్తే సెన్సస్ విజయవంతంగా పూర్తి చేయవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.ఈశిక్షణా కార్యక్రమంలో మల్దకల్ మండల తహసిల్దార్ ఘూన్సీ, ఎంపీడీవో ఆంజనేయులు, ఎంఈఓ సురేష్, శిక్షకులు నరేష్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్



చిన్నారుల ప్రతిభను తెలుసుకుంటున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల ఏప్రిల్18, ప్రభాతవార్త:** అంగన్వాడి కేంద్రాల ద్వారా సరఫరా చేసే పౌష్టికాహారాన్ని లబ్ధిదారులకు సక్రమంగా అందజేస్తూ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.శనివారం గట్టు మండలం చమన్ ఖాన్ దొడ్డి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి చిన్నారులతో కలెక్టర్ ముచ్చటించారు. పాఠశాల విద్యార్థులతో వారు నేర్చుకున్న అంశాలను చదివించి ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గట్టు మండలం ఆస్పిరేషనల్ బ్లాక్‌గా ఉందని,సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో ఉన్న 7 అంశాలను 100 జరిగేలా చూడాలని, అంగన్వాడి కేంద్రాలకు వచ్చే గుడ్ల పరిమాణం తక్కువగా ఉంటే వాపస్ పంపించాలని అక్కడి అధికారులను ఆదేశించారు. పలువురు చిన్నారుల ఎత్తు, బరువు కొలతలను పరిశీలించి తగు సూచనలు చేశారు. వండిన ఆహారాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో వివిధ పాఠ్యాంశాలను చదివించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు గురించి మాట్లాడారు. అంతకుముందు గ్రామంలో నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మరుగుదొడ్లను నాణ్యతతో నిర్మించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులను హెచ్చరించారు.ఈ పర్యటనలో ఐసిడిఎస్ సిడిపిఓ హేమలత, సూపర్వైజర్ కృష్ణవేణి, పంచాయతీరాజ్ ఏఈ రాజ్ కుమార్, తదితరులున్నారు.

### బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**గద్వాల ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేలా బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు.మల్దకల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో శనివారం జిల్లా కలెక్టర్ బడిబాట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పాఠశాల ఉపాధ్యాయులు, పలువురు విద్యార్థులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఉదయం అల్పాహారం కూడా అందజేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మల్దకల్ జడ్పిహెచ్ఎస్ పీఎం శ్రీ పాఠశాలగా గుర్తింపు పొందినందున ఇక్కడ ప్రవేశాలు పొందే విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే తమపిల్లలను చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సురేష్, పాఠశాల అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

◆ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ లక్ష్మణరావు



మాట్లాడుతున్న చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ లక్ష్మణరావు

**లింగాల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** సమాజాన్ని పట్టిపీడిస్తున్న బాలకార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలను నిర్మూలించి బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ లక్ష్మణరావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన లింగాలలోని ఎంపీడీవో కార్యాలయంలో యాక్సెస్ టు జస్టిస్, కోనేరు ఎన్జీవో ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబాల్యం పిల్లలకు దక్కే విధంగా చూడాల్సిన బాధ్యత బాలల పరిరక్షణ కమిటీ పై ఉందన్నారు. బాల్యం పిల్లల హక్కు అని దాన్ని హరించడం తగదన్నారు.సహజంగా అక్షయ తృతీయలో ఎక్కువగా వివాహాలు జరుగుతాయని అందులో బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరము కలిసికట్టుగాఉండి జరగకుండా చూసుకోవాలని మండల చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీకి వారు పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బాలల హక్కుల పరిరక్షణ కమిటీవిజయవంతంగా పనిచేసినప్పుడు బాల్య వివాహాలు రహిత గ్రామంగా తీర్చి దిద్దినవారమవుతామని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత వారిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాముడు, డిప్యూటీ తహసిల్దార్ కృష్ణాజి, మండల విద్యాధికారి బషీర్ అహ్మద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ,సఖి సెంటర్ అరుణ,హెల్త్ సూపర్‌వైజర్, కోనేరు సంస్థ కోఆర్డినేటర్ ఆంజనేయులు, జాకీర్ హుస్సేన్, సురాపూర్ గ్రామ సర్పంచ్ శేఖర్, జిలుగుపల్లి సర్పంచ్ రవీందర్ నాయక్, జిపిఓలు, పంచాయతీ కార్యదర్శులు,అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు హాయంలోనే ప్రజా సంక్షేమానికి పెద్దపీట

◆ తెలుగుదేశం పార్టీ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు



వట్టెంలోని ప్రభుత్వ బాలికల ప్రాథమికోన్నత పాఠశాల (టోని బ్లేయర్ స్కూల్)ను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

**బిజినేపల్లి, ఏప్రిల్18 ప్రభాతవార్త:** ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు హాయంలోనే ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని తెలుగుదేశం జాతీయ పొలిటిబ్యూరో సభ్యుడు,షాద్‌నగర్ మాజీఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు.మండలంలోని వట్టెంలోని ప్రభ త్వ బాలికల ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి ఉమ్మడి రాష్ట్రంలో బాలికల కోసం 1998లోనే పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసి 2002లో యూనైటెడ్ కింగ్ డమ్ ప్రధానమంత్రి టోనిబ్లేయర్ దంపతులతో ప్రారంభించినట్లు తెలిపారు.మూగ,చెవిటి వారి కోసం కరీంనగర్లో, దివ్యాంగుల కోసం మిర్యాలగూడలో ప్రత్యేకంగా పాఠశాలలను నెలకొల్పి సమాజంలో ప్రతి ఒక్కరికి విద్య అందించాలనే సంకల్పంతో పనిచేశారని కొనియాడారు.అంతేకాకుండా అడవుల శాతం పెంచేందుకు హరితహారం,మహిళలు సమాజంలో గౌరవంగా జీవించాలని వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, డ్వాక్వా మహిళ గ్రూప్ల ద్వారా మహిళా ఆర్థిక స్వాలంబన సాధించేందుకు కృషి చేశారని అన్నారు.కరువుతో అల్లాడుతున్న రైతులకు మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా సాగు నీరు అందించాలని 2004లో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన నారాచంద్రబాబు నాయుడు జన్మదినం ఏప్రిల్ 20న గ్రామాల్లో ఘనంగా నిర్వహించి కృతజ్ఞతలు తెలిపాలని కోరారు. ఆయన వెంట తెలుగుదేశం జిల్లా నాయకులు గొర్ల శ్రీనివాసులు, మాజీ సర్పంచులు అంజయ్య, సీతారాంనాయక్, తెలుగు యువత నాయకుడు కేతావత్ రవిశంకర్ నాయక్ ఉన్నారు.

## అంతర్జాతీయ షూటింగ్ బాల్ గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థి

### అభినందించిన తెలంగాణ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం




గోల్డ్‌మెడల్ సాధించిన విద్యార్థినిని సన్మానిస్తున్న దృశ్యం

**మక్తల్ టౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** ఈ నెల 8 నుండి 10 వరకు నేపాల్ ఖాట్మండులో జరిగిన అంతర్జాతీయ షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొని, క్రీడా ప్రతిభను చాటిన వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణవాసి ఎండి. మోహిజ్‌ను తెలంగాణషూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం సన్మానించారు. ఇంటర్నేషనల్ సీనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ఇండియా జట్టు కు ఎంపికై,గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా తాండూరు పట్టణంలో జరిగిన ఎండీ.మోయిజ్ బంగారు పతకం విజేత అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి.గోపాల్, తాండూర్ పట్టణం మున్సిపల్ చైర్ పర్సన్ నీరజారెడ్డి అంతర్జాతీయ బంగారు పతకం విజేత మోహిజ్ కు ట్రోఫీ ,బంగారు పతకం, మెరిట్ సర్టిఫికెట్ అందజేసి ఘనంగా సన్మానించి అభినందించారు. బి.గోపాలం మాట్లాడుతూ అతి పేద కుటుంబంలో జన్మించిన మోయిజ్అంతర్జాతీయ సీనియర్ షూటింగ్ బాల్ పోటీలలో ఇండియాజట్టు తరుపున ఆడిబంగారు పతకాన్ని సాధించడం గొప్ప విశేషమని, మన తెలంగాణకు తాండూరు పట్టణానికి కీర్తి ప్రతిష్టలు పెంచారని ముమ్ముందు ఇంకా ఒలంపిక్ క్రీడలలో పాల్గొనడానికి కృషి చేయాలనిఆయన తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలమును మున్సిపల్ చైర్ పర్సన్ నీరజారెడ్డి మెమెంటో, శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి. వహీం, వికారాబాద్ జిల్లా షూటింగ్ బాల్ ప్రధాన కార్యదర్శి పిఈటి రాములు,స్థానిక పీఈటీలు బాలమణి,గోపిక, రవీందర్‌రెడ్డి,జ్యోతి,తల్లిదండ్రులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన వడ్డేపల్లి మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక

**వడ్డేపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మున్సిపల్ కమిషనర్ ఎస్. రాజయ్య అధ్యక్షతన శనివారం ఉదయం 10:00 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో వడ్డేపల్లి మున్సిపాలిటీలో శనివారంవడ్డేపల్లి మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక నిర్వహించడం జరిగింది. ఈఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ మద్దతుతో నాలుగు కోఆప్షన్ స్థానాలు కైవసం చేసుకున్న (ఎన్ యుగంధర్ రెడ్డి 5వార్డు కౌన్సిలర్ )వర్గం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రెబల్ అభ్యర్థులు ఈ సమావేశంలో గౌరవ కౌన్సిల్ సభ్యులు అందరూజనరల్ కేటగిరీ నుండి ఒక మహిళా సభ్యురాలిని, అల్పసంఖ్యాక వర్గానికి చెందిన ఇద్దరు సభ్యులను మొత్తం నలుగురు (4)కోఆప్షన్ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. కోఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన వారి వివరాలు 1. కె.సుబ్రద్రమ్మ భర్త అడివప్ప 2. డోలు లక్ష్మి దేవి భర్త డోలు రాముడు 3మాలిక్ తండ్రి అబ్దుల్ రహ్మాన్ 4.ఖాజా బాను భర్త ఫాహిల్మాన్ శాలి బాషాలు ఉన్నారు. ఈ ఎన్నిక అనంతరం ఎన్నుకోబడిన కోఆప్షన్ సభ్యులకు ఎన్నిక పత్రాలు అందజేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ఎస్. రాజయ్య తెలిపారు.

## అన్నసత్ర అదనపు వసతి నిర్మాణానికి శంకుస్థాపన

**బిజినేపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** వట్టెం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో నిత్యాన్న దాన సత్రం అదనపు వసతి నిర్మాణానికి శనివారం భూమి పూజ జరిగింది. ఈ నిర్మాణ దాతలు చిలుక సురేందర్‌రెడ్డి పావని, సూరమ్ రాజమహేంద్రరెడ్డి సునీత దంపతులు దేవస్థాన ప్రధాన అర్చకులు ప్రసాద స్వామి, నవీన్ స్వాముల ప్రత్యేక పూజతో ఈ భూమి పూజ నిర్వహించారు. ఈకార్యక్రమంలో దేవస్థాన శాశ్వత సభ్యులు కోర్త చంద్రా రెడ్డి, దెంది కృష్ణారెడ్డి, చెన్నకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వట్టెం నవోదయ విద్యార్థుల ప్రతిభ

**బిజినేపల్లి, ఏప్రిల్18 ప్రభాతవార్త:** 2025,26 విద్యా సంవత్సరానికి గాను ఇటీవల విడుదలైన సిబియస్ఇ 10 వ తరగతి పరీక్షా ఫలితాలలో వట్టెం జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థులు వంద శాతం నాణ్యమైన ఫలితాలనుసాధించినట్లు ఇన్చార్జి ప్రిన్సిపాల్ బాలాజీ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. 97.20 శాతం(486/500)తో కొల్ల సింధూజ రాణి విద్యాలయం మొదటి ర్యాంకు, 96.80 (484/500)తో నీలి లిఖిత రెండవ ర్యాంకు, 96.40 (482/500)తో రసుమెల్ల హేమంత్ మూడవ ర్యాంకు సాధించడం పట్ల నవోదయయావత్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. అలాగే 80శాతం పైగా విద్యార్థులు డిస్టింక్షన్ మార్కులతో ఉత్తీర్ణులు కాగా, సైన్స్ లో 100 మార్కులు ముగ్గురు, ఇంగ్లీషు, తెలుగులో 100మార్కులుఒక్కొక్కరూ, సోషల్ లో 99 మార్కులు ఇద్దరు సాధించారు.నాణ్యమైన ఫలితాలనుసాధించి జాతీయ స్థాయిలో గుర్తింపు రావడానికి కారకులైన విద్యార్థులను అభినందించారు.

## చదువుల పండుగ 2.0 విజయవంతం

**దామరగిద్ద, ఏప్రిల్18 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల పరిధిలోని కనుకుర్తి గ్రామంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన చదువుల పండుగ 2.0" కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది.ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ ఆధ్వర్యంలో క్లస్టర్ స్థాయిలో పోటీలు నిర్వహించారు. ఎఫ్ఎల్ఎన్ కింద తెలుగు, ఇంగ్లీష్, గణితం విభాగాల్లో ప్రాథమిక విద్యార్థులకు పోటీలు నిర్వహించగా,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేసి, ఎంపికైన వారిని ఏప్రిల్ 20న జరిగే మండల స్థాయి పోటీలకు పంపనున్నారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, శేర్‌కృష్ణారెడ్డి, చంద్రకాంత్, బలమురళి, శ్రావణి, ఆశియా బేగం, హసీనా బేగం పాల్గొన్నారు.

## నేడే మోడల్ పాఠశాల ప్రవేశ పరీక్ష

**వెల్దండ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** మోడల్ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుచేసుకున్న విద్యార్థులకు నేడు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6వ తరగతి ప్రవేశాలకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అదేవిధంగా 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష నిర్వహించబడునని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

**వెల్దండ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసానిస్తుందని పెద్దాపూర్ వార్డు సభ్యులు మల్లేష్ యాదవ్ అన్నారు. మండలంలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన లోడిగా సాయికుమార్‌కు జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్నయాదవ్ సహకారంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మంజూరు చేసిన రూ.43 వేల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకుమలేష్‌యాదవ్ అందజేశారు.కొండల యాదవ్, వెంకటయ్య, జగన్,శ్రీశైలం, భగవాన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**పెద్దమందడి ఏప్రిల్18 ప్రభాతవార్త:** పెద్దమందడి మండలంలోని జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన సాయిలు అకాల మరణం చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. శనివారం మరణ వార్త తెలుసుకున్న టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొట్టుకూరి శ్రీనివాసరెడ్డి స్పందించి మృతుడి నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరమర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ.5000లు అందజేసితమ సానుభూతిని వ్యక్తం చేశారు. ఇలాంటిసమయంలో కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారు చేసిన సహాయానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జ్యోతి నాగరాజు, ఉప సర్పంచ్ జరుపటి కొండలు, గ్రామ పార్టీ అధ్యక్షుడు వీరపాగ సత్యం, సీనియర్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాలల కులగణనలో తప్పులు సరిచేయాలి

**దామరగిద్ద, ఏప్రిల్ 18ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో మాలల కులగణనతప్పుగా జరిగిందని,దానిని వెంటనే సరిదిద్దాలని జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హనుమంతు డిమాండ్ చేశారు. అధికారిక లెక్కల్లో మాలల సంఖ్యను తక్కువగా చూపించడం వల్ల ఉద్యోగాలు,ఇతర రంగాల్లో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆయనఅన్నారు.గతంలో నిర్వహించిన మాలల సింహగర్జన" భారీ సభలో లక్షలాది మంది పాల్గొన్నారని గుర్తు చేస్తూ, రాష్ట్రంలో మాలల జనాభా అధికారికంగా చెప్పిన దానికంటే ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మాలల పట్ల వివక్ష చూపుతోందని ఆరోపిస్తూ, రాబోయే రోజుల్లో తగిన విధంగా స్పందిస్తామని హెచ్చరించారు.

## నేడు డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**దామరగిద్ద, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలం ఉడుమలగిద్ద గ్రామంలో డా.బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహావిష్కరణ కార్యక్రమం నేడు సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ సత్యమ్మ గోపాల్, కెవిపిఎస్ గ్రామ అధ్యక్షుడు దొబ్బలి భీంశప్ప, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అంజి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, ప్రజా కళాకారుడు గోరేటి వెంకన్న (ఎమ్మెల్సీ), డీసీసీ మాజీ జిల్లా అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు, అలాగే రాష్ట్ర నాయకులు భూపాల్, సాగర్, వెంకట్రాములుహాజరుకానున్నారు. మండలంలోని యువకులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

